TGTEL/25/A4348

# దిశ పవర్

తెలుగు దినపత్రిక

RNI TGTEL/25/A4348
దిశ పవర్
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న దిశ పవర్ (RNI TGTEL/25/A4348) తెలుగు దినపత్రిక మరియు దిశ పవర్ ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,7095686969

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక:75 పేజీలు:08 మంగళవారం17ఫిబ్రవరి 2026



# వడ్ల బోనస్ నిధులు విడుదల

**దిశ పవర్ డెస్క్** రాష్ట్రంలోని వరి రైతులకు తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన తీపి కబురు అందించింది. ఎన్నికల హామీలో భాగంగా ప్రకటించిన సన్న వడ్ల బోనస్ బకాయిలను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది.సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ చెల్లించేందుకు ప్రభుత్వం మొత్తం రూ.514.36 కోట్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల 2025-26 ఖరీఫ్ సీజన్‌లో వరి సాగు చేసిన సుమారు 2.17 లక్షల మంది రైతులకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఈ నిధులతో పాటు, పౌరసరఫరాల సంస్థ కూడా వరి బోనస్ నిమిత్తం మరో రూ.1,939.58 కోట్లను విడుదల చేయనుంది. దీనితో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి త్వరలోనే నగదు జమ కానుంది.



# ఏటీఎం ద్వారా రేషన్

**దిశ పవర్ డెస్క్** ఇక ఏటీఎం మెషీన్ల మాదిరిగా ఉండే యంత్రాల ద్వారా లబ్దిదారులు ఎప్పుడైనా రేషన్ తీసుకోవచ్చు. అన్నపూర్తి పేరుతో ఈ మెషీన్లను కేంద్రం తీసుకొస్తుంది. ఇవి 24 గంటలు అందుబాటులో ఉంటాయి. 35 సెకన్లలోనే 25 కిలోల ధాన్యాన్ని వీటి ద్వారా తీసుకోవచ్చు. ఈ ఏటీఎంలు ఉపయోగించుకోవాలంటే డిజిటల్ కార్డు అనేది అవసరం. ఈ కార్డును ఏటీఎం మెషీన్ దగ్గర స్కాన్ చేయాలి. ఆ తర్వాత ఐరిస్, వేలిముద్ర వంటివి అందించాల్సి ఉంటుంది. ఆ తర్వాత బియ్యం తీసుకోవచ్చు. మార్చి 2026 నుంచి ఈ మెషిన్ల ద్వారా గోధుములు, కందిపప్పు, శనగలు, చక్కెర, ఉప్పును కూడ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం సిద్దమవుతంది. ప్రస్తుతం కొన్ని రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా వీటిని అమలు చేస్తోండగా.. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా విస్తరించనున్నారు. దీంతో రేషన్ సరఫరాలో వేగం పెరగనుంది.






# పురపాలికల్లో పై'చేయి'

## మున్సిపల్ లో కాంగ్రెస్ పార్టీ జోరు.....

**దిశ పవర్ డెస్క్** మున్సిపల్ పాలక మండలి ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ జోరు కొనసాగింది. మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికల్లో సత్తా చాటింది.మొత్తం 116 మున్సిపాల్టీల్లో కోరం లేక 11 మున్సిపాల్టీల్లో ఎన్నిక మంగళవారానికి వాయిదా పడింది. మిగిలిన 105 మున్సిపాల్టీల్లో మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మెన్, వైస్ చైర్మెన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. ఈ సందర్భంగా హంగ్ ఏర్పడిన మున్సిపాల్టీల్లో రాజకీయ పరిణామాలు వేగంగా మారిపోయాయి. మొత్తం 36 మున్సిపాల్టీల్లో హంగ్ ఏర్పడగా, 11 చోట్ల ఎన్నిక వాయిదా పడింది. మిగిలిన 25 హంగ్ ఏర్పడిన స్థానాల్లో 15 మున్సిపాల్టీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. మరో 5 మున్సిపాల్టీల్లో బీఆర్ఎస్, 4 చోట్ల ఇండిపెండెంట్లు, మరోచోట ఫార్వర్డ్ బ్లాక్ పార్టీలు గెలుచుకున్నాయి. దీనితో కాంగ్రెస్పార్టీ గెలిచిన మొత్తం మున్సిపాల్టీల సంఖ్య 81కి చేరింది(ఫలితాల ప్రకటన రోజు కాంగ్రెస్ 66 చోట్ల పూర్తి మెజారిటీ సాధించిన విషయం తెలిసిందే).బీఆర్ఎస్ సంఖ్య 18కి పెరిగింది. (ఫలితాల రోజు పూర్తి మెజారిటీతో బీఆర్ఎస్ 13 చోట్ల గెలిచింది). అలాగే 7 కార్పొనేషన్లకు జరిగిన ఎన్నికల్లో ఐదింటిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కరీంనగర్లో బీజేపీ, కొత్తగూడెంలో సీపీఐ కార్పొరేషన్లను దక్కించుకున్నాయి. ఇండిపెండెంట్లు అదిలాబాద్, జమ్మికుంట, మహబూబాబాద్, భైంసా మున్సిపాల్టీలను గెలుచుకున్నారు. అయితే వీరంతా కాంగ్రెస్ మద్దతుతోనే గెలిచారు. వడ్డేపల్లి మున్సిపాల్టీలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుపై గెలిచిన వారందరూ కాంగ్రెస్లో చేరామని ప్రకటించినప్పటికి అధికారికంగా ఎన్నికల సంఘం వారిని గుర్తించలేదు. దాంతో వారు ఫార్వర్డ్ బ్లాక్ నుంచే గెలిచారని ప్రకటించింది.




# సీఎం ఆటకు ముగింపు ఇస్తా

దిశ పవర్ డెస్క్ మెజారిటీ సీట్లను సాధించిన బీజేపీకి మేయర్, డిప్యూటీ మేయర్ పదవి దక్కకుండా సీఎం రేవంత్ రెడి, మంత్రులు,బీఆర్ఎస్,ఎంఐఎంతో కలిసి మీరు చేయని కుట్రలకు,సీఎం మొదలు పెట్టిన ఆటకు ముగింపు ఇస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమా ర్ పేర్కొన్నారు.

# రాష్ట్రంలో అరాచక పాలన



**దిశ పవర్ డెస్క్** రాష్ట్రంలో విచిత్రమైన పాలన నడుస్తోందని, అడుగడుగునా అరాచకాలు, దాడులు జరుగుతున్నాయన్నారుమాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి. బీజేపీ పార్టీ కేసీఆర్ ను చూసి భయపడుతుందని, అందుకే రేవంత్ రెడ్డితో చేతులు కలిపిందని తెలిపారు.

TGTEL/25/A4348
దిశ పవర్
తెలుగు దినపత్రిక





# కాలనీ సమస్యలపై లక్ష్మారెడ్డి క్షేత్రస్థాయి పర్యటన

**బడంగ్ పేట 119 సర్వేనంబర్ పేదలకు కేఎల్ఆర్ భరోసాఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడితో మిఠాయిల పంపిణీ ( దిశ పవర్ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 16:)**కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇచ్చిన జాగాల్లోనే ఇందిరమ్మ ఇళ్లు సైతం కట్టించి ఇస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.కాలనీ సమస్యలు, బడంగ్ పేటలో 119 సర్వేనంబర్ లో స్థలాలు ఉన్న లబ్ధిదారులతో బస్తీబాట నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీ సమస్యలు, పేదల ఇళ్లపై వచ్చిన సమస్యలను స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లారు కేఎల్ఆర్విద్యుత్, రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించేందుకు ప్రతీ కాలనీలను పరిశీలించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులకు కిచ్చెన్నగారు సూచించారు.నాదర్ గుల్ డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపాలని జిహెచ్ఎంసి అధికారులను లక్ష్మారెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో నాదర్ గుల్, బడంగ్ పేట, బాలాపూర్ డివిజన్ నాయకులు సహా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి ప్రత్యేక పూజలు చేసిన బాధినేని రాజేందర్

**జగిత్యాల జిల్లా ఫిబ్రవరి 15 దిశ పవర్ న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీ సాంబశివుని ఆలయంలో బుగ్గారం మండలం తాజా మాజీ జడ్పీటీసీ బాధినేని రాజేందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుగ్గారం మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, ప్రజలకు శాంతి--సౌభాగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు... ఈ కార్యక్రమం లో బుగ్గరాం గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ - రాజయ్య, 12 వార్డు మెంబెర్ జక్కుల లింగ రెడ్డ్, స్థానిక నాయకులు పెద్దన్నావేణి రాఘున్న, చుక్క సుధాకర్, గంజి జగన్ గంజి పరందములు,పొల్లం పెల్లి మల్లేశం, కట్కూరి అంజయ్య, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు




# సాంబశివ నాగేశ్వర స్వామి దర్శించుకున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జగిత్యాల జిల్లా ఫిబ్రవరి 16 దిశ పవర్ న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)**మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ధర్మపురి మండలంలోని నేరేళ్ల గ్రామంలో సోమవారం శ్రీ సాంబశివ బుగ్గారం మండలంలోని సాంబశివ నాగేశ్వర ఆలయలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్.ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులతో మంత్రివర్యులు మాట్లాడి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## జగిత్యాల మున్సిపల్ రెండవ వార్డు అభ్యర్థి గా దయాల

# చంద్రకళ శంకర్ ప్రమాణస్వీకారం

**జగిత్యాల జిల్లా ఫిబ్రవరి 17 దిశ పవర్ న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్ )**



జగిత్యాల మున్సిపల్ రెండవ వార్డు అభ్యర్థిగా దయాల శంకర్ చంద్రకళ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చంద్రకళ మాట్లాడుతూ నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించిన వార్డు ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. నన్ను గెలిపించిన ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వపరంగా వచ్చే పథకాలు ప్రజలందరికీ అందే విధంగా కృషి చేస్తానని చంద్రకళ పేర్కొన్నారు ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు దయాల శంకర్.కిష్టయ్య.గడ్డం చందు కావటి గంగాధర్.ఈగ శ్రీనివాస్.తిప్పరి తిరుపతి.ఐల్నేని రాజేశ్వర్ రెడ్డి. రామగిరి రమేష్.తదితరులు పాల్గొన్నారు.




# ప్రమాణ స్వీకార సమావేశం

**దిశ పవర్ న్యూస్ ఛానల్/ ఆలేరు ప్రతినిధి/ సందీప్**

దివి:16/1/2026యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులైన ఏడుగురు కౌన్సిలర్లు ఈరోజు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఇందులో భాగంగా ఆలేరు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ ఆలేరు ప్రజలకు ఎంతో ధన్యవాదాలు తెలుపుతూ వారికి వచ్చిన మెజార్టీ కంటే వారికి కౌన్సిలర్ కు వచ్చిన మెజార్టీ ఎంతో ఉందని చెప్పారు అలాగే వారిని వారు పార్టీని ప్రజలు ఇలాగే సహకరించి కోరారు అలాగే వారు అడిగినట్టు ప్రజలకు ప్రతి దానికి అండగా ఉంటానని చెప్పారు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న తీరుస్తానని చెప్పారు రెండవ వార్డ్ కౌన్సిలర్ వారణాసి మరియమ్మ మార్కు అరవాడ్ కౌన్సిలర్ అగ్గి ఆంజనేయులు ఏడో వార్డు కౌన్సిలర్ బీజన బాలమణి భాస్కర్ తొమ్మిదో వార్డు కౌన్సిలర్ పస్తం ఆంజనేయులు పదో వార్డు కౌన్సిలర్ మల్లెల సరిత 11వ వార్డు కౌన్సిలర్ జూకంటి సంపత్ 12వ వార్డు కౌన్సిలర్ జట్ట నీరజ ఆలేరు మున్సిపల్ ప్రత్యేక ఎన్నికల అధికారి ఆర్డీఓ ప్రమాణ స్వీకారం చేయించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# ఆలేరు చైర్మన్గా బాలమని ప్రమాణ స్వీకారం

**ప్రజా గొంతుక న్యూస్ ఛానల్/ ఆలేరు ప్రతినిధి/సందీప్** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం గా ఏడవ వార్డు చెందినటువంటి బీజన బాలమణి భాస్కర్లను ఆలేరు చైర్మన్గా ఇక గ్రేవంగా ఎన్నుకోవడం జరిగింది వారు మాట్లాడుతూ వారికి ఓటేసిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ ఆలేరు తమ వార్డు సభ్యులకే కాక ఆలేరు ప్రజలకు అందరికీ ఎల్లవేళలా తోడుంటానని చెప్పారు అలాగే వారికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ ఆలేరు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే శ్రీ బిర్లా ఐలయ్య గారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి అటుగడుగునా తోడైయున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు నాయకులకు యువతలకు స్త్రీలకు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ చైర్మన్ గా అంగిడి ఆంజనేయులు గార్ని ఎన్నుకోవడం జరిగింది.

# చౌటకూర్మండలంసరాఫ్ పల్లి వద్ద పోలీస్ వాహనాన్ని ఢీ కొట్టిన లారీ.



**ఆందోల్ నియోజకవర్గం: దిశ పవర్ ఫిబ్రవరి 16: (న్యూస్ రిపోర్టర్ వై. సతీష్)** ఆందోల్ నియోజకవర్గంలోని చౌటకూర్ మండలం సరాప్ పల్లి గ్రామ పరిధిలో పోలీస్ వాహనాన్ని ఢీకొట్టిన లారీ, జోగిపేట ఎస్సై పాండు గౌడ్ కి స్వల్ప గాయాలు, సంగారెడ్డి వేల్ నెస్ హాస్పిటల్ లో చికిత్స, ఉదయం 3 గంటల సమయంలో జోగిపేట వైపు నుంచి సంగారెడ్డికి వెళుతుండగా చౌటకూర్ మండలం సరాఫ్ పల్లి వద్ద రోడ్డు అటువైపున ముగ్గురు వ్యక్తులు నిలిచి ఉండడం గమనించిన ఎస్సై పాండు, ఎందుకు ఇక్కడ ఉన్నారంటూ ప్రశ్నించడం కోసం వాహనం ఆపడంతో వెనుక వైపు నుంచి వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఎస్సై పాండుకు స్వల్ప గాయాలు, పోలీస్ వాహనం ధ్వంసం, అయ్యింది. జోగిపేట ఎస్సై పాండుకు సంగారెడ్డి హాస్పిటల్ కు తరలించారు.



# చంద్రయ్య, సుశీలమ్మ" గార్ల మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన సబితా ఇంద్రారెడ్డి..

**( దిశ పవర్ ప్రతినిధి మహేశ్వరం ఫిబ్రవరి 16:)** మహేశ్వరం మండలం పరిదిలోని సిరిగిరి పురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వార్డు సబ్యులు బండ నరసింహ తండ్రి "కీర్తిశేషులు" బండ చంద్రయ్య మరియు గంగారం గ్రామ వాస్తవ్యురాలు "కీర్తిశేషులు" కల్వకోలు సుశీల గార్ల మరణ వార్త తెలుసుకున్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి సిరిగిరి పురం మరియు గంగారం గ్రామాలు చేరుకొని "చంద్రయ్య, సుశీలమ్మ" గార్ల పార్థివదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..అలాగే ఇటీవల మరణించిన సిరిగిరి పురం గ్రామ వాసి "కీర్తిశేషులు" కాసుల యాదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శీను మరియు ఉప సర్పంచ్ నాగరాణి మహేష్ మరియు వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు వారితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు..



# కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సుద్దాల మహేష్.

**జగిత్యాల జిల్లా 16 ఫిబ్రవరి దిశ పవర్ న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)** గొల్లపెల్లి మండలంలోని శంకర్ రావు పేట గ్రామం కేసీఆర్ ఇది కేవలం పేరు మాత్రమే కాదు..తెలంగాణ ప్రజల గుండె చప్పుడు అని నిరూపించిన బలమైన ఉద్యమనేత,తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్రావు పుట్టిన రోజు నేడు. రాదనుకున్న తెలంగాణను సాధించిన ఘనుడిగా ఆయన పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా లిఖించుకున్నారు మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు శంకర్ రావుపేట్ గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దాల మహేష్.

# అంగరంగ వైభవంగా రథోత్సవ వేడుకలు





**జగిత్యాల జిల్లా ఫిబ్రవరి 17 దిశ పవర్ న్యూస్ ప్రతినిధి(గంగాధర మధుసూదన్)**జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలంలోని లోత్తునూరు గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో నర్సింగోజు సాయి చరణ్ చారి ఆధ్వర్యంలో రాజరాజేశ్వర స్వామి విగ్రహ ఉత్సవ మూర్తులను రథం పై ఊరేగింపు నిర్వహించారు.శివ దీక్ష స్వాములు మహిళలు భక్తి పాటలతో భక్తులతో కలసి నృత్యాలు చేస్తూ రథాన్ని లాగుతూ ముందుకుసాగారు. భక్తులు కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్ రేగొండ సత్యనారాయణ, సర్పంచ్ ఆకుల సుమన్ గౌడ్ పుట్టపాక సత్యం, పొన్నం స్వామిగౌడ్, మైదాం తిరుపతి బోనాల రత్నయ్య, ఎన్. లక్ష్మీకాంతం,బోనాల రాజు, శ్రీనివాస్,తిరుపతి,యూత్ సభ్యులు శివ దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# జోగిపేట మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గా కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన వారు ప్రమాణ స్వీకారం.

**ఆందోల్ నియోజకవర్గం: దిశ పవర్ ఫిబ్రవరి 16: (న్యూస్ రిపోర్టర్ వై. సతీష్)**







ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ మూడవ చైర్మన్ గా సోమిరెడ్డి కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ గా ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) మరియు కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొందిన ప్రమాణ స్వీకారం చేస్తున్న ప్రతి కౌన్సిలర్ కు పేరుపేరునా అభినందనలు తెలియజేశారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్గా ఎన్నికయ్యారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ సూచన మేరకు 20వ వార్డ్ కౌన్సిలర్ కృష్ణారెడ్డి పేరును కాంగ్రెస్ సభ్యులు బలపరిచారు. నూతన పాలకవర్గం కొలువుదీరడంతో జోగిపేటలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ గా కాంగ్రెస్ కౌన్సిలర్ కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ గా ఆకుల సత్యనారాయణ, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మున్సిపల్ ప్రత్యేక అధికారి అంబదాస్ రాజేశ్వర సమక్షంలో ఈఎన్నిక జరిగింది. కౌన్సిలర్ లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఉండడంతో ఈఎన్నిక ఏకాగ్రీవమైందని కమిషనర్ రవీందర్ తెలిపారు. మన జోగిపేట నుండి ఎలక్షన్ లో నిలబడి, జోగిపేట ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల వద్ద విజేతలుగా ప్రకటించబడి ఇప్పుడు జోగిపేట పురపాలక సంఘ నూతన పాలకవర్గ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేస్తున్న అందరికీ జోగిపేట మున్సిపల్ పట్టిన అభివృద్ధి సమితి తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, దీనికి కొన్ని ప్రధాన కారణాలు, జోగిపేటలో అధిక నిధులతో ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణం, ప్రభుత్వ భవనాల నిర్మాణం జిరాకపోవడం, ఎన్ హెచ్ 161 నీ జోగిపేటతో కలిపే రహదారులను నాలుగు వరుసలుగా విస్తరణ చేయకపోవడం మరియు ఇతర కారణాలు. అనేక విషయాల్లో అన్యాయానికి గురైన మరియు అభివృద్ధిలో వెనుకబడిపోయిన, మన జోగిపేటను ఇప్పుడు మళ్లీ పూర్వ స్థితికి తీసుకొచ్చే అద్భుతమైన బాధ్యత మీ ద్వారా నెరవేర్చబడాలని అందరూ ఆశిస్తున్నారు. ఇప్పుడు జోగిపేట ను కాపాడిన వారు చరిత్రలో నిలిచి ఉంటారు. జోగిపేట మున్సిపల్ పట్టణ అభివృద్ధి సమితి తెలిపారు.

# చేర్యాల మున్సిపల్ లో బి ఆర్ఎస్ విజయకేతనం. . చేర్యాల మున్సిపల్ చైర్మన్ గా ముస్త్యాల అరుణ బాల నర్సయ్య- వైస్ చైర్మన్ గా మేడిశెట్టి ఉమశ్రీధర్.



చైర్మన్ మరియు వైస్ చైర్మన్.

**చైర్మన్ పీఠం బిఆర్ఎస్ కైవసం.పాలకవర్గం ప్రమాణస్వీకారం.దిశ పవర్ న్యూస్;**చేర్యాల : మున్సిపాలిటీలో ఈ నెల 13 న జరిగిన ఎన్నికల ఫలితాల్లో 12 వార్డులకు గాను 7 వార్డులు బిఆర్ఎస్ పార్టీ,5 వార్డులు కాంగ్రెస్ పార్టీ గెలుచుకున్న విషయం విదితమే. కాగా సోమవారం నాడు ఎన్నికల ప్రక్రియలో భాగంగా పాత ప్రభుత్వ ఆసుపత్రి లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను ఏర్పాటు చేశారు. ఫలితాల వెల్లడి తర్వాత గెలుపొందిన కాంగ్రెస్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ కౌన్సిలర్లు వేరువేరుగా క్యాంపులకు బయలుదేరి వెళ్లారు. తిరిగి సోమవారం ఉదయం క్యాంపు నుంచి తిరిగి వచ్చి నేరుగా మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక సమావేశంలోపాల్గొన్నారు.గెలుపొందిన12 మంది మున్సిపల్ కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం చేసిన అనంతరం చైర్మన్,వైస్ ఛైర్మన్ లను ఎన్నుకున్నారు. మున్సిపల్ చైర్మన్ పీఠం బిఆర్ఎస్ పార్టీ దక్కించుకుంది. మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్సీ మహిళకు రిజర్వ్ కావడంతో 6 వ వార్డు నుండి కౌన్సిలర్ గా గెలుపొందిన ముస్త్యాల అరుణ బాలనర్సయ్య ను ఛైర్మన్ గా ,10 వార్డు నుండి గెలుపొందిన మేడిశెట్టి ఉమ శ్రీధర్ ను వైస్ ఛైర్మన్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రవీందర్ మున్సిపల్ కమిషనర్ నాగేందర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ,మున్సిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 13వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ తరఫున 288 ఓట్ల మెజార్టీతో గెలుపొందిన పట్లూరి శివ శేఖర్ ప్రమాణ స్వీకారం.



**ఆందోల్ నియోజకవర్గం: దిశ పవర్ ఫిబ్రవరి 16: (న్యూస్ రిపోర్టర్ వై. సతీష్)** ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ లోని 13వ వార్డు బిఆర్ఎస్ పార్టీ 288 భారీ మెజార్టీతో గెలుపొందిన 13వ వార్డు కౌన్సిలర్ గా ప్రమాణ స్వీకారం చేస్తూనే వారు మాట్లాడుతూ, ఎన్నికల్లో ప్రమాణ స్వీకారం చేసిన మున్సిపల్ చైర్మన్ లకు వైస్ చైర్మన్ లకు, కౌన్సిలర్ అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. 13వ వార్డు ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించిన నేను ప్రజల విశ్వాసాన్ని గౌరవిస్తూ పారదర్శకత, బాధ్యత పనిచేసే పట్టణ అభివృద్ధికి, సంక్షేమం మౌలిక సదుపాయాలను విస్తరణలో 13వ వార్డు 20 వార్డులలో ముందుండాలని ఆకాంక్షిస్తున్నాను. వార్డు ప్రతి కుటుంబానికి అండగా ఉండి వార్డు సమస్యలు అభివృద్ధిలో నెంబర్వన్ గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అని 13వ వార్డు కౌన్సిలర్ గా పట్లూరి శివ శేఖర్ తెలియజేశారు.



# 8,9,10 వార్డ్ కౌన్సిలర్లకు రామాలయంలో ఘన సన్మానం.

**దిశ పవర్ న్యూస్;చేర్యాల :** పట్టణ కేంద్రంలోని రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన 8వ వార్డ్, 9 వ వార్డ్, 10 వ వార్డ్ కౌన్సిలర్లకు వాయునందన వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ గా గెలిచిన వీరబత్తిని సదానందం మాట్లాడుతూ నన్ను గెలుపు బాటలో సహకరించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం 9వ వార్డులో ఉన్న సమస్యల గురించి కమిటీ సభ్యులు వివరించడం జరిగింది. అనంతరం సదానందశీ మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్తానని వార్డులో ఉన్న సమస్యలన్నిటిని తప్పకుండా తీరుస్తానని, ఏ ఇంటికి ఆపద వచ్చిన ముందు ఉంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వైకుంఠం రాజు, ఇల్లటం పెంటయ్య, గంద్ర శ్రీధర్,చెన్నూరు నరేష్, చెన్నూరి సూరజ్, చెన్నూరి అఖిల్, కొక్కుల నేత్ర, తాటి సాయి, థౌట సురేష్,వేముల శివ కుమార్, థౌట సాయి (పింకు ), వీరబత్తిని నవీన్, వినయ్ కుమార్,







# కే బిఎన్ యంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నైట్ క్రికెట్ టోర్నమెంట్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన మాద్రిపృథ్వీ రాజ్

**దిశ పవర్ న్యూస్ ఫిబ్రవరి 16** శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణంలో కే బి ఎన్ యంగ్ స్టార్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నైట్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాద్రి పృథ్వీరాజ్ అలాగే ముత్తంగి జిహెచ్ఎంసి డివిజన్ పరిధిలో రాహుల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నైట్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ శివరాత్రి జాగరణ అంటే భక్తి మాత్రమే కాదు ఐక్యత క్రమశిక్షణ సానుకూల కార్యక్రమాల్లో పాల్గొనడం కూడా ముఖ్యమని యువత తమ సమయాన్ని సృజనాత్మక కార్యకలాపాలకు వినియోగిస్తూ ఆరోగ్యకరమైన క్రీడల్లో పాల్గొనాలని సూచించారు ఈ టోర్నమెంట్ యువతకు వేదికగా నిలిచి ప్రతిభను వెలికితీయడమే కాక సమాజంలో స్నేహభావాన్ని పెంపొందించేదిగా ఉంటుందని పేర్కొన్నారు కార్యక్రమంలో నిర్వాహకులు భక్తి క్రీడ ఐక్యత అనే సందేశంతో కార్యక్రమం విజయవంతంగా ప్రారంభమైంది



# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సత్తా చూపాలి

**----వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,దిశ పవర్/వరంగల్/ప్రతినిధి(కలకుట్ల యాకూబ్):**నాల్గవ తెలంగాణ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్ క్రీడల్లో వరంగల్ కమిషనరేట్ పోలీసులు సత్తా చాటాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.రేపటి నుండి సైబరాబాద్ కమిషనరేట్ లో ప్రారంభమయ్యే తెలంగాణ పోలీస్ స్పోర్ట్స్ మీట్ పోటీల్లో,క్రీడా గ్రామంలో ఎగురవేసే వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రీడా పతకాన్ని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు,క్రీడాకారులతో కలసి ఆవిష్కరించారు.అనంతరం ఈ పోటీల్లో పాల్గొనే పోలీస్ క్రీడాకారులకు క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్,ఖూూ గారి చేతుల మీదుగా ట్రాక్ సూట్ తో పాటు స్పోర్ట్స్ షూ,టీ షర్ట్ అందజేశారు.ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ రాష్ట్ర పోలీస్ క్రీడల్లో వరంగల్ పోలీస్ క్రీడా కారులు తమ సత్తా చూపాలని,పోలీసులు శాంతి భద్రతల్లోనే కాదు క్రీడల్లో కూడా రాణించగలరని,క్రీడల్లో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శాఖపరమైన గుర్తింపు వుంటుందని సీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏసీపి నాగయ్య,ఆర్.ఐ సతీష్,ఆర్.ఎస్.ఐ శ్రవణ్ కుమార్,క్యాంపు క్లర్క్ వేణుగోపాల్ పాల్గొన్నారు.





# పటాన్చెరులో మాణిక్ ప్రభు ఆలయంలో ప్రత్యేకపూజల్లో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

**దిశ పవర్ న్యూస్ ఫిబ్రవరి 16** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్చెరు పట్టణంలోని మాణిక్ ప్రభు ఈశ్వర స్వామి దేవాలయంలో మాద్రి పృథ్వీరాజ్ ఆలయాన్నిసందర్శించి స్వామివారికి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అనంతరం తుంబర డాన్స్ అకాడమీ విద్యార్థులు ప్రదర్శించిన భరతనాట్య నృత్యాన్ని తిలకించి కళాకారులను అభినందించారు శివుని కృపతో పటాన్చెరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు

TGTEL/25/A4348
దిశ పవర్
తెలుగు దినపత్రిక


# మీ ప్రభుత్వ పార్కుల స్థలాలను మీరే కాపాడుకోండి - కమిషనర్ కు వినతి పత్రం ఇస్తున్న కాలనీ వాసులు






**-కార్పొరేషన్ 210 సర్వే నం: భూమిపై పడ్డ కబ్జా దారుల కన్ను !-సామాజిక అవసరాల స్థలాన్ని కాపాడాలని కాలనీవాసుల డిమాండ్ ఉధృతం-సంబంధిత కార్పొరేషన్ అధికారులు తక్షణమే స్పందించాలిదిశ పవర్/వరంగల్/ప్రతినిధి(కలకోట్ల యాకూబ్):**వరంగల్ జిల్లా,ఖిలా వరంగల్ మండలం,ఉర్సు గ్రామ శివారులోని సర్వే నెంబర్ 210లో ఉన్న కార్పొరేషన్ ఖాళీ స్థలంపై కబ్జా దారుల కన్ను పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికే పార్కు,ప్రభుత్వ పాఠశాల నిర్మాణం జరిగిన ఈ లే అవుట్‌లో మిగిలిన సామాజిక అవసరాల కోసం వినియోగించే స్థలాన్ని ఆక్రమించేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.1960 సంవత్సరంలో 13 ఎకరాల భూమిని లే అవుట్ చేసి,హుడా నిబంధనల మేరకు 30 అడుగుల రోడ్లు,పార్కులు,సామాజిక అవసరాల కోసం ప్రత్యేక స్థలాలను గుర్తిస్తూ మ్యాప్ రూపొందించారు.కోడూరి రాజలింగం తదితరులు కలిసి మొత్తం 109 ప్లాట్లుగా విభజించి,రిజిస్టర్ దస్తావేజులు,నోటరీ,సాదా బైనామాల ద్వారా విక్రయించారు.రంగశాయిపేటకు చెందిన పలువురు ఈ ప్లాట్లు కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణం చేపట్టారు.తరువాత మున్సిపల్ అధికారులు పార్కు స్థలంలో ఒక పార్కు,ఒక ప్రభుత్వ పాఠశాల నిర్మించారు.మిగిలిన స్థలాన్ని సామాజిక అవసరాల కోసం ఖాళీగా ఉంచారు.అయితే నగరం వేగంగా విస్తరించడంతో భూముల విలువ పెరిగి,ఆ స్థలంపై రియల్ ఎస్టేట్ బ్రోకర్లు దృష్టి సారించినట్లు స్థానికులు చెబుతున్నారు.తాము కొనుగోలు చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి ఖాళీ స్థలాన్ని కాజేయాలని కొందరు యత్నిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.పార్కు సమీపంలో ఉండే స్థానికులను, యువకులను, మహిళలను బెదిరిస్తూ...ప్రశ్నించకుండా అడ్డుకుంటున్నారని కాలనీవాసులు పేర్కొన్నారు.ఈ వ్యవహారంపై 2012లో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో కేసు నెంబర్ 125/2012 నమోదు కాగా,అనంతరం 127/2017 కేసుతో పార్కు అభివృద్ధి పనులు నిలిపివేయబడ్డాయి.అయితే సుదీర్ఘ విచారణ అనంతరం 2025 అక్టోబర్ 31న కామన్ జడ్జిమెంట్ ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ నిరాకరించబడిందని కాలనీ వాసులు తెలిపారు.ఈ సమస్యపై పలుమార్లు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో గ్రీవెన్స్ లో ఫిర్యాదు కూడా చేయడం జరిగిందని స్థానికులు తెలిపారు.అయినప్పటికీ కొందరు కబ్జాదారులు మున్సిపల్ భూములపై తమకే అధికారం ఉన్నట్లు ప్రచారం చేస్తూ,తప్పుడు రిజిస్ట్రేషన్ పత్రాలను చూపిస్తూ అధికారులను,కాలనీవాసులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు.కావున సంబంధిత కార్పొరేషన్ అధికారులు వెంటనే స్పందించి ఖాళీ స్థలాన్ని రక్షించడంతో పాటు అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.ఈ సమస్య పరిష్కారం కొరకు కాలనీవాసులు అంత ఏకమై సోమవారం గ్రేటర్ మున్సిపల్ గ్రీవెన్స్ లో కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ ని కలిసి కాలనీవాసుల సంతకాలతో కూడినటువంటి వినతిపత్రం ఇవ్వడం జరిగినది.ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కారం కొరకు అధికారులు స్పందించి తక్షణం చర్య తీసుకోవాల్సిందేనని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేయడం జరిగింది.కమీషనర్ ని కలిసిన వారిలో 42 వ డివిజన్ కార్పొరేటర్ భర్త గుండు పూర్ణ చందర్,పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కేడల ప్రసాద్,రాపాక శ్రీను,ముతినేని వీరన్న,ముతినేని సంపత్,రంగు సతీష్,కొండమీది సతీష్,రంగు సతీష్,కటకం సునీల్,కాలనీ వాసులు ఉన్నారు.

## వట్ పల్లి మండల కేంద్రంలోని ఆధ్యాత్మిక కేంద్ర దర్గా ఉర్స్ ఉత్సాహంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పాల్గొన్నారు.






**ఆందోల్ నియోజకవర్గం: దిశ పవర్ ఫిబ్రవరి 16: (న్యూస్ రిపోర్టర్ వై. సతీష్)** ఆందోల్ నియోజకవర్గం వట్ పల్లి మండల కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం దర్గా ఎం హజ్రత్ సయ్యద్ షా ఖ్వాజా దాస్ ఖాజా షరీఫ్ 40 వ వార్షిక ఆరాధన మహోత్సవం (ఉర్స్ ఉత్సాహం) లో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం పాల్గొన్నారు. వాట్ పల్లి మండల కేంద్రంలో ఉన్న ఖ్వాజా షరీఫ్ దర్గా ను దర్శించుకున్నారు. షరీఫ్ దర్గాకు చద్దర్ సమర్పించారు. దర్గా లో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం, సామూహిక భోజనశాలలో నేలపై కూర్చోని భక్తులతో కలసి మంత్రి దామోదర్ రాజనర్సింహ సహపంక్తి భోజనం చేసి తన నిరాడంబరాన్ని చాటారు.

## అగ్నిప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన యువకుడు - తల్లికి అనారోగ్యం





**దాతలు ఆదుకోవాలని చేతులెత్తి మొక్కుతున్న తల్లి కొడుకు 'అశోక్' కుటుంబం దిశ పవర్ న్యూస్ పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 16:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలంలో మల్లెల మడుగు గ్రామంలో ఆ ఇంట కష్టాల కడలి ఉప్పొంగుతోంది. ఒకవైపు కన్న కొడుకు కళ్లముందే వికలాంగుడిగా మారుతుంటే, మరోవైపు ప్రాణాల నిలుపుకోవడానికి తల్లి పడుతున్న పోరాటం ఆ కుటుంబాన్ని చిదిమేస్తోంది. మల్లెల మడుగు గ్రామపంచాయతీ పరిధిలో నివసించే ఉడుగుల అశోక్ పరిస్థితి నేడు అత్యంత దయనీయంగా మారింది.? ప్రమాదం రూపంలో వచ్చిన శాపం రెండేళ్ల క్రితం జరిగిన ఒక ఘోర అగ్నిప్రమాదంలో అశోక్ రెండు కాళ్లు పూర్తిగా కాలిపోయాయి. అప్పటి నుంచి నడవలేని స్థితిలో మంచానికే పరిమితమయ్యాడు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉంది. కాళ్లకు ప్లాస్టిక్ సర్జరీ నిర్వహిస్తేనే తిరిగి కోలుకునే అవకాశం ఉందని వైద్యులు స్పష్టం చేశారు. అయితే, ఆ సర్జరీకి అయ్యే భారీ ఖర్చును భరించే స్తోమత ఆ నిరుపేద కుటుంబానికి లేదు.తల్లికి కూడా అందని వైద్యం అశోక్ కష్టాలు చాలవన్నట్లు, అతని తల్లి కూడా తీవ్ర అనారోగ్యం బారిన పడ్డారు. గుండె మరియు లివర్ సంబంధిత వ్యాధులతో ఆమె ప్రస్తుతం ఆసుపత్రిలో మంచంపై పోరాటం చేస్తున్నారు. ఇంట్లో సంపాదించే వ్యక్తి లేకపోవడం, చేతిలో చిల్లిగవ్వ లేని పరిస్థితుల్లో ఉన్న కాస్త ఆస్తులను వైద్యానికే ఖర్చు చేయడంతో ఆ కుటుంబం ఇప్పుడు రోడ్డున పడే స్థితికి చేరుకుంది.దాతలు ఆదుకోండి.. ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంటే తను తిరిగి నడవగలనని, తన కుటుంబాన్ని కాపాడుకోగలనని అశోక్ కన్నీటి పర్యంతమవుతున్నాడు. దాతలు ఎవరైనా ఉదార హృదయంతో స్పందించి, తమకు ఆర్థిక సాయం అందించి ప్రాణాలు కాపాడాలని చేతులెత్తి వేడుకుంటున్నాడు. సాయం చేయదలచిన వారు 9573541506 నంబరును సంప్రదించవచ్చు.

## పంచాయతీ సమస్యల పరిష్కార లక్ష్యంగా గ్రామసభ ఏర్పాటు






దిశ పవర్ న్యూస్ పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 16:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గొందిగూడెం గ్రామ పంచాయతీలో సర్పంచ్ శ్రీమతి తాటి వెంకట లక్ష్మీ అధ్యక్షతన గ్రామ సభ సమావేశం నిర్వహించ బడింది ఈ సమావేశం లో గ్రామ పంచాయతీలో నీ వేసవి కాలం లో నీటి ఎద్దడి తట్టుకునేందుకు పటిష్ట చర్యలు చేపడతాం అని గ్రామస్తులకు హామీ ఇచ్చారు అదే విధంగా గ్రామ పంచాయతీలో శానిటేషన్ మీద గానీ లైటింగ్ మీద గాని ఏ సమస్యలు ఉన్న సర్పంచ్ దృష్టికి తేవాలి అని తెలియ చేశారు రాబోయే కాలం లో వంద రోజుల పని జాబ్ కార్డ్ గల వ్యక్తులందరూ ఈ పనిని ఉపయోగించుకోవాలని తెలియజేసినారు అదే విధంగా ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు త్వరగా ఇల్లులు పూర్తి చేయాలని తెలిపినారు ఈ గ్రామసభ సమావేశంలో గ్రామ ప్రజలు వార్డు సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శి పి మధుసూదన్ రావు మరియు ఏఎన్ఎం లు ఆశా వర్కర్ లు మరియు అంగన్వాడి డిపార్ట్మెంట్ పోస్ట్ మ్యాన్ మొదలగు వారు పాల్గొన్నారు.



### వైభవంగా ముగిసిన దగక్షిణ కాశీ మహా శివరాత్రి

## కళ్యాణ మహోత్సవం

**దిశ పవర్ న్యూస్ పినపాక నియోజకవర్గం ఫిబ్రవరి 16:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల పరిధిలో గల పలు శివాలయాలు శివ పార్వతి కళ్యాణ వైభోగం నిర్వహించారు. మండలంలో వివిధ శివాలయాలలో శివ పార్వతుల కళ్యాణం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దీనిలో బాగంగా భారీ భద్రత ఏర్పాట్ల మధ్య చింతిర్యాల గోదావరి నది తీరాన వెలసిన ప్రసిద్ధి చెందిన దక్షిణ కాశీగా పిలవబడే శనీశ్వర ఆలయంలో అమ్మా నాగ నారాయణి సమక్షంలో అమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మా నాగ నారాయణి సమక్షంలో పురోహిత బ్రహ్మ ఆగమ పురోహితులు బ్రహ్మశ్రీ మోతుకూరి పనింద్ర శర్మ గారిచే అభిజిత్ లగ్నం లో ఉ: 11.52 నిమిషాలకు శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం జరిపారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కళ్యాణం తిలకించి ఆయన కృపకు పాత్రులు అయ్యారు. అమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.



## శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ గా సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ గా శ్వేతా పాండురంగారెడ్డి

**శంకర్‌పల్లి: ఫిబ్రవరి 16: ( దిశ పవర్):** శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ గా 15వ వార్డు నుంచి గెలిచిన సాత ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ గా 14వ వార్డు నుంచి గెలిచిన శ్వేతా పాండురంగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చేవెళ్ల ఇంచార్జ్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో 15 మంది కౌన్సిలర్ ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఒకటవ వార్డు నుండి ఎర్రోళ్ల ఆనంద్ రావు, రెండవ వార్డు నుంచి రెండోసారి గెలిచిన బిసోళ్ల సంధ్యారాణి అశోక్ కుమార్, మూడవ వార్డు నుంచి గుండ గిరిజ చంద్రశేఖర్, నాలుగవ వార్డు నుంచి మణికొండ లలితా మోహన్ రెడ్డి, ఐదవ వార్డు నుంచి బానూరు కృష్ణ, ఆరవ వార్డు నుండి ఉష కిరణ్ విజయ్ కుమార్, ఏడవ వార్డు నుంచి బండ్లగూడెం ప్రశాంత్, ఎనిమిదవ వార్డు నుంచి పీచరి అఖిల యాదవ రెడ్డి, తొమ్మిదవ వార్డు నుంచి వాకిటోళ్ళ గణేష్, పదవ వార్డు నుంచి రాజండ్ల వసంత మహేందర్ రెడ్డి, 11వ వార్డు నుంచి ఫైముదా బేగం, 12వ వార్డు నుంచి దండు రాజేశ్వర్, 13వ వార్డు నుంచి చాకలి అశోక్ లు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు మాట్లాడుతూ మాపై నమ్మకంతో గెలిపించిన వార్డు ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, పెండింగ్ పనులను వైస్ చైర్మన్, కౌన్సిలర్ల సహకారంతో పరిష్కరిస్తానని నూతన చైర్మన్ ప్రవీణ్ కుమార్ చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు. చేవెళ్ల మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య, నూతన చైర్మన్, వైస్ చైర్మన్ లను శాలువాలతో ఘనంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు.



## గుడ్ మార్నింగ్ తో జనంలో సర్పంచ్...

**దిశ పవర్ బచ్చన్నపేట మండలం** పోచన్నపేట గ్రామంలో సర్పంచ్ ఏండి పిరోజ్ గుడ్ మార్నింగ్ సోమవారం ప్రోగ్రాం తో వార్డులలో తిరుగుతూ సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారం మార్గం చూపుతున్నారు.గుడ్ మార్నింగ్ సోమవారం లో భాగంగా 1వ 7వ వార్డు అక్కడ ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరిగింది . ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి మార్గం చూపడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని సర్పంచ్ ఎండి ఫిరోజ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, సిబ్బంది, పాల్గొనడం జరిగింది.